ప్రజాశక్తి
సోమవారం 20 ఫిబ్రవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

గురుకులం..దయనీయం

- పరదాచాటునే మల, మూత్ర విసర్జన
- రోగాల బారిన పడుతున్న విద్యార్థులు
- వసతుల కల్పనలో నిర్లక్ష్యం



విద్యార్థులు ఉపయోగించే పరదాలతో కట్టిన మరుగుదొడ్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలు వసతుల లేమితో కునరిల్లుతున్నాయి. కనీస వసతులైన మరుగుదొడ్లు కూడా లేక పరదాలనే అడ్డుగోడలుగా వినియోగిస్తున్న దయనీయ పరిస్థితి చిలకలూరిపేట గురుకుల పాఠశాలలో నెలకొన్నది. స్థానిక పురుషోత్తపట్నంలోని గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థుల అవస్థలు అన్నీ ఇన్ని కావు. తరగతి గదులు వేరుగా, వసతి గదులు వేరుగా లేకపోవటం వల్ల 90 మంది విద్యార్థులు కేవలం ఐదు గదులనే పాఠ్యాంశాల బోధనకు, నిద్రకు ఉపయోగించాల్సి వస్తుంది. ఆర్ఓ సిస్టం మూడేళ్ల నుండి పనిచేయకపోయినా పట్టించుకునే నాథుడే లేడు. తాగునీరు లేక, బయటి నుండి క్యాన్ల ద్వారా తెచ్చుకుంటున్నారు. పాడైన ఆర్ఓ సిస్టం ఉన్న చిన్న గదిలోనే వంట చేస్తున్నారు. భవనం శిథిలావస్థకు చేరి, గదులకు శ్లాబు పాడై పెచ్చులూడుతు న్నాయి. ఎప్పుడు పెచ్చులు పైన పడతాయోయని భయంతో వణికిపోతున్నారు. మరుగుదొడ్లు ఏడున్నా ఒక్కటీ పనిచేయట్లేదు. సెప్టిక్ ట్యాంక్ నిండి మరుగుదొడ్లు మొత్తం నిండిపోయాయి. దీంతో విద్యార్థులు వాటిని ఉపయోగించలేకపోతున్నారు. కాలువ పక్కనే కర్రలకు నెట్ కట్టి మలమూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంతటి దయనీయ స్థితిలో విద్యార్థులుంటున్న గురుకులం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఇంటికి కూత వేటు దూరంలోనే ఉండటం గమనార్హం. లావు బియ్యం తినటం వల్ల కడుపులో మంట వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. గత వారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి

2లో

పేదలంటే ప్రభుత్వాలకు చులకన

ఎం.లక్ష్మీకుమారి, విద్యార్థి తల్లి

ఎన్టీఆర్ కృష్ణ జిల్లా కంకిపాడు మండలం, కుందేరు నుండి పనుల కోసం గుంటూరుకు వలస వచ్చాము. మా కుమారుడు చదువు కోసం చిలకలూరిపేట గురుకుల పాఠశాలలో చేర్పించాము. కానీ ఇక్కడి వసతులు చూసి చదువు మాన్పించటమే మేలనిపిస్తుంది. పేదలంటే ఇంత చులకన భావంతో ప్రభుత్వం ఉంది. మా బాబుకి ప్రస్తుతం జలుబు, కొద్ది పాటి జ్వరంగా ఉంది. తీసుకెళ్లటానికి వచ్చాను.



పనిచేయని ఆర్వో ప్లాంట్‌ను పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

ఇంత నిర్లక్ష్యం తగదు

సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వరరావు

గురుకులాల్లో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదు. కనీస వసతులు లేకపోవటంతో చదువు ఒక నరకంగా మారింది. కనీసం దుర్వాసన ఆపటానికి బ్లీచింగ్, దోమల నివారణకు ఫాగింగ్ కూడా చేయట్లేదు. ఈ హాస్టల్ చుట్టూ చెత్త, గ్లాసులు, తిని పారవేసిన విస్తరాకులతో నిండిపోయి డంపింగ్ యార్డులాగా తయారైంది. పిల్లలు అనారోగ్యంగా ఉన్నా తల్లిదండ్రులకు కనీస సమాచారం కూడా ఇవ్వట్లేదు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలి.కొత్త భవాన్ని నిర్మించాలి.



బందోబస్తు పరిశీలిస్తున్న డిఐజి త్రివిక్రమ వర్మ, ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ తదితరులు

ప్రశాంతంగా ఎస్ఐ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖలో ఎస్ఐ పోస్టులకు రాతపరీక్షలు ఆదివారం జిల్లాలోని 23 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాలను డిఐజి త్రివిక్రమ వర్మ, ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ పరిశీలించారు. ఎస్ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షా కేంద్రాలను వారు స్వయంగా వెళ్లి చూశారు. ఎ.సి కాలేజీ , అమరావతి రోడ్డు హిందూ ఇంజనీరింగ్ కళాశాల, ఆర్‌విఆర్ కళాశాల, చేబ్రోలు విజ్ఞాన్ కళాశాల తదితర కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉదయం పేపరు-1, మధ్యాహ్నం పేపరు 2 పరీక్షలు జరిగాయి. అభ్యర్థులు నిర్ణిత సమయానికి చేరుకోలేని వారు పరీక్ష రాయలేకపోయారు. నారా కోడూరులో ఉన్న కొంత మంది అభ్యర్థులను పోలీసులు పరీక్షా కేంద్రానికి తరలించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ,పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్‌పి సుప్రజ, సిఐలు శ్రీనివాసుల రెడ్డి, రామానాయక్, సుధాకర్, నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అయితే ఎంత మంది అభ్యర్థులు హాజరు అయ్యారన్న వివరాలు అధికారులు విడుదల చేయలేదు.

విజయవాడ ఎంబివికెలో

'అదానీ కుంభకోణం - ప్రజల సంపదకు ముప్పు'పై నేడు సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ

"అదానీ కుంభకోణం - ప్రజల సంపదకు ముప్పు" అంశంపై సోమవారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలోని బాలోత్సవ భవనం 2వ అంతస్థు (ఎంబి విజ్ఞాన కేంద్రం పక్కన) జరుగుతుంది. ఈ సదస్సులో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు.

అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఆదివారం రాత్రి తాడేపల్లి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 21వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న రెడ్‌బుక్ డేను జయప్రదం చేయాలని కోరారు. మహాకవి శ్రీశ్రీ సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కవితా గోష్ఠిలు నిర్వహించాలని కోరారు. కార్యకర్తలు ప్రతిఒక్కరూ మహాప్రస్థానాన్ని చదవాలని కోరారు. పుస్తకపఠనంపై దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఈ నెల 24న సిపిఎం శ్రేణులు ఎక్కడికక్కడ నిరసన తెలియజేయాలని కోరారు. వేల కోట్ల రూపాయల షేర్లకుంభకోణం వెనుక అదానీ ఉన్నాడని తెలిసినా ప్రధాని నోరుమెదపకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎల్‌ఐసి,ఎస్‌బిఐల నుండి వేలాది కోట్ల ప్రజల సొమ్ము ప్రధాని మోడీ, అదానీకి కట్టబెట్టారని విమర్శించారు. ప్రజాధనాన్ని లూటీ చేసే హక్కు వీళ్లకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశ ప్రజలకు, భద్రతకు కాపలాకాయమని అధికారమిస్తే ప్రజల సొమ్మును దోచుకుంటారా అంటూ మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌ను రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం సమర్థించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రతిపక్ష టిడిపి కూడా అదేబాటలో పోవడం ఆ పార్టీ విధానాన్ని తెలియజేస్తుందన్నారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం ఎంత తొందరగా ఇంటికెళితే అంతమంచిదని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి కదలిరావాలని కోరారు. సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి పట్టణం, రూరల్ గ్రామాల్లో హామీ పత్రాలు తప్ప ఒక్కరికీ కూడా ఇంటి స్థలం, పట్టాలు ఇవ్వలేదని మండిపడ్డారు. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పేరుతో టిడ్కో ఇళ్లు లేకుండా పోయాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వడం లేదని విమర్శించారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నల్లపు కిశోర్‌బాబు పాల్గొన్నారు.



తాడేపల్లిలో మాట్లాడుతున్న పాశం రామారావు



3లో

రోడ్డు ప్రమాదంలో 5గురు మృతి

ప్రకాశం జిల్లా ఘటనలో గుంటూరు వాసులు మృతి



అధిక ఎరువుల వినియోగంతో భూసారానికి ముప్పు

ప్రజాశక్తి ప్రతినిధితో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

8లో

నారాకోడూరు గ్రామ ప్రభ నిర్వాహకులపై కేసు

ప్రజాశక్తి - చేబ్రోలు

నారాకోడూరు గ్రామ ప్రభలో నిర్వాహకులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. చేబ్రోలు మండల ఎమ్మార్వో సెక్షన్ 144 సిఆర్పీసీ ఆర్డర్‌ను ధిక్కరించి, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షకు హాజరైయ్యే అభ్యర్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి, పరీక్షా కేంద్రాలకు వెళ్లనివ్వకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన 120 అడుగుల ఎలక్ట్రికల్ ప్రభను రోడ్డుకి అడ్డంగా పెట్టి వారి ట్రాక్టర్ ఇంజన్‌లను రోడ్డుకు రెండువైపులా పెట్టి, ట్రాఫిక్ అంతరాయం కలిగించారు. ఈ నిబంధలను ధిక్కరించిన నారాకోడూరు గ్రామ ప్రభ నిర్వహణ కమిటీ సభ్యులు నలుగురి పైన, మరొక 20 మంది పైన చేబ్రోలుః కేసు నమోదు చేశామని చేబ్రోలు ఎస్ఐ కె.ఆనంద్ తెలిపారు.

20న నరసింహుని బ్రహ్మోత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు దేవస్థానం ఆవరణలో ఈనెల 20వ తేదీన ఉదయం 8:30 గంటలకు తహశీల్దార్ జీవీ రామప్రసాద్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరుగుతోందని దేవస్థానం ఈఓ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు హాజరవుతారన్నారు. బ్రహ్మోత్సవాలలో మార్చి 5వ తేదీన పొన్నవాహనం, 6వ తేదీన స్వామివారి కల్యాణ మహోత్సవం, 7వ తేదీన స్వామివారి దివ్య రథోత్సవం సందర్భంగా సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరుగుతుందన్నారు.



లెంట్ డేస్ ప్రేయర్స్ లిస్ట్ విడుదల

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి పార్కు రోడ్డు ఇమ్మానుయేలు చర్చిలో పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో లెంట్ డేస్ ప్రేయర్స్ లిస్టును ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణ పునరుత్థానంలను జ్ఞాపకం చేసుకుంటూ గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగలకు ముందు క్రైస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి 40 రోజులు ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తారని, వాటిలో పాల్గొనడం ద్వారా గొప్ప దీవెనలు కల్గుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బంకా పార్థ సారధి, యం.ప్రశాంత్, ఎన్ .దేవి, ఎ. ఆలీసమ్మ , పి. మరియమ్మ , జి. లావణ్య



గ్రంథాలయంలో జాతీయ సైన్స్ మాసోత్సవాలు

ప్రజాశక్తి-పెదనందిపాడు: జనవిజ్ఞాన వేదిక, పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో జాతీయ సైన్స్ మాస ఉత్సవాలు, ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో అనేక మంది శాస్త్రవేత్తలు సైన్స్ అభివృద్ధికి విశేష కృషి చేశారని చార్లెస్ డార్విన్, నికోలస్ కోపర్నికస్, సివి రామన్ లాంటి శాస్త్రవేత్తలు ఫిబ్రవరి నెలలో జన్మించారని, అందువలన ఫిబ్రవరి నెలలో జాతీయ సైన్స్ మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్టియూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎన్ రామకృష్ణ, జె కోటేశ్వరరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు


మరుగుదొడ్ల దుస్థితిని చూపుతున్న వెంకటశ్వరరావు

గురుకులం..దయనీయం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలను సందర్శించి భోజనానికి సన్నబియ్యం సరఫరా చేయాలని, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా హాస్టల్ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు. సమస్యల పరిష్కారంలో జాప్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవన యజమాని ఉదారంగా స్థలాన్ని హాస్టల్ కోసం రాసి ఇస్తానని, కొత్త భవనం నిర్మించుకోవాలని కోరినా పట్టించుకునే వారే లేరు. దీంతో శిథిలావస్థకు చేరిన భవనంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సిపియం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వరరావు ఆదివారం పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. కనీస సౌకర్యాల కల్పనలో హాస్టల్ అధికారుల నిర్లక్ష్యంపై వెంకటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస వస తులు కల్పించే విధంగా ఎమ్మెల్సీ పరిశీ లించాలన్నారు.


గురుకుల పాఠశాలలో వినియోగంలో లేని మరుగుదొడ్లు


అస్థవ్యస్తంగా ఉన్న కాలువ, మాట్లాడుతున్న గురుకుల విద్యార్థి తల్లి


మంగళగిరిలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి


చిలకలూరిపేటలో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు

కోలాహలంగా మహాశివరాత్రి

శివాలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి- మంగళగిరి: శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల అన్నదాన ట్రస్ట్ కమిటీ వారు మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్, వైసిపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి అన్నదానం జరపటం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది 15 వేల మందికి అన్నదానం చేయటం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఈ అన్నదాన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదానం ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చౌదరయ్య స్కూల్ వద్ద అన్నదానం

చిలకలూరిపేట : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లి తిరిగి వచ్చే సందర్శకులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 5 గంటలకు చౌదరయ్య స్కూల్ దగ్గర్లో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు,నాదెండ్ల మండల మాజీ ఎంపి పికంజుల వీరారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం అధ్యక్షులు రాఘవయ్య, దివ్వెల సుబ్రహ్మణ్యం, ఎంవి రత్నారెడ్డి, షేక్ కరిముల్లా, గొంటు శ్రీనివాసరెడ్డి, కారచోల విజయ భాస్కరరెడ్డి, వైఎస్ కరిముల్లా, ఎం.శేషిరెడ్డి, ఎన్.సుబ్బారావు, ఎ.శ్రీను, ఎస్. చిట్టి బాబు, ఎన్.శ్రీ కాంత్, కరీమ్, జిలాని,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

సత్రశాల ఆలయ ఆదాయం లెక్కింపు

రెంటచింతల: రెంటచింతల మండలంలోని కృష్ణా నది ఒడ్డున గల సత్రశాలలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం ఆదాయం లెక్కింపు నిర్వహించారు. మహాశివరాత్రి మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని రూ. 5,45,251ల ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ లీలావతి ఆలయ చైర్మన్ బ్రహ్మారెడ్డి తెలిపారు. టిక్కెట్ల ద్వారా రూ. 2, 47,790లు రాగా ఉండి ద్వారా రూ. 2,13,131ల ఆదాయం వచ్చిందని, చదివింపులు ద్వారా రూ.84,330ల ఆదాయం వచ్చిందని ఆమె తెలిపారు. గత ఏడాది ఆదాయం కన్నా రూ. 62,540లు అదనంగా వచ్చినటు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఈఓ గాదే రామిరెడ్డి , అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

దుర్గా మల్లేశ్వర స్వామి గ్రామోత్సవం

తెనాలి: మహాశివరాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెదకాకాని గంగా భ్రమరాంబ సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి ప్రారంభమైన స్వామివార్ల కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన నంది వాహనంపై దుర్గ మల్లేశ్వర స్వామి వార్లను అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయక కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సందర్శకులు విశేషంగా పాల్గొన్నారు. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి కూడా సందర్శకులు విశేషంగా తరలివచ్చారు. స్వామివార్లను దర్శించుకుని తీర్థ ఫలహారాలను అందుకున్నారు.


తెనాలిలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్తులు


రెంటచింతలలో హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది



ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు









రోడ్డు ప్రమాదంలో 5గురు మృతి

- **తిరునాళ్లకు వెళ్లి వస్తుండగా ప్రకాశంలో ఘటన**
- **కారును లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి**

ప్రజాశక్తి-మేదరమెట్ల: మహాశివరాత్రి తిరునాళ్లకు వెళ్లి శనివారం అర్ధరాత్రి కారులో తిరిగి వస్తున్న వారిని రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా అదుపుతప్పిన కారును లారీ ఢీకొట్టడంతో డ్రైవర్‌తో సహా ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో అద్దంకి ఎస్ఐ భార్య, కుమార్తె ఉన్నారు. మహాశివరాత్రి సందర్భంగా అద్దంకి ఎస్ఐ సమందర్‌వలీ చిన్నగంజాం మండలం, సోపిరాల తిరునాళ్లలో విధులు నిర్వహిస్తున్నారు. స్వామి దర్శనం కోసం గుంటూరులో ఉంటున్న సమందర్‌వలీ భార్య వహిధావలీ (38), కుమార్తె ఆయేషా హుమేరావలీ(9), వీరి ఇంటి పక్కన ఉన్న గుర్రాల జయశ్రీ(50), గుర్రాల దివ్య తేజ(29) కూడా కారులో సోపిరాలకు వెళ్లారు. తిరునాళ్లలో స్వామిని దర్శించుకొని తిరిగి అర్ధరాత్రి కారులో గుంటూరుకు తిరుగు ప్రయాణమయ్యారు. మేదరమెట్ల శ్రీ భ్రమరా వెంచర్ వద్దకు వచ్చేసరికి కారు డ్రైవర్ వీరబ్రహ్మాచారి(22) నిద్రమత్తు కారణంగా కారు అదుపుతప్పి.. డివైడర్‌ను ఢీకొని ఎదురుగా ఉన్న రోడ్డులోకి వెళ్లింది. అదే సమయంలో గుంటూరు నుండి ఒంగోలు మిర్చి లోడుతో వెళుతున్న లారీ కారును బలంగా ఢీకొనడంతో కారుడ్రైవర్‌తో పాటు ఐదుగురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్‌పి వకుల్‌జిందాల్, అద్దంకి సిఐ ఎం.రోశయ్య, మేదరమెట్ల ఎస్సై ఎం.వి.శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సిఐ రోశయ్య మాట్లాడుతూ డ్రైవర్ నిద్ర మత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి మృతదేహాలను చూసి..నివాళులర్పించారు. ఎస్ఐ సమందర్‌వలీని పరామర్శించారు.

పలువురు నివాళి

ఎస్ఐ భార్య, కుమార్తె మృతిచెందడంతో మృతదేహాల వద్ద వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య నివాళులర్పించారు. ఎస్ఐకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శింగరకొండ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోటా శ్రీనివాస్‌కుమార్ కూడా మృతదేహాలను సందర్శించి.. నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

సత్తెనపల్లి రూరల్: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటనలో విద్యార్థి మృతి చెందిన సంఘటన సత్తెనపల్లి, నరసరావుపేట చెక్‌పోస్టు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పిడుగురాళ్లకు చెందిన మల్లెల గణేష్ (17) మృ తి చెందాడు. గుంటూరు వైపు నుండి పిడుగురాళ్ల వెళుతుండగా సత్తెనపల్లి నర్సరావుపేట చెక్ పోస్ట్ సెంటర్లో కోళ్ళ లోడుతో వున్న లారీ డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గణేష్ గుంటూరు లక్ష్యం కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు తల్లి శాంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గురవాయిపాలెం ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి



ప్రభల వద్ద సందడి చేస్తున్న సందర్శకులు



తిరుగు ప్రయాణంలో ప్రభల ముందు డప్పు కళాకారులు

ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

- **ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల వైఫల్యం**
- **అసంతృప్తి చెందిన సందర్శకులు**
- **విఐపి దర్శనాలకే ప్రాధాన్యత**
- **దూర ప్రాంతాల సందర్శకులకు తప్పని అవస్థలు**

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రతి ఏటా మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద నిర్వహించే మహా తిరునాళ్ళకు 20 లక్షల మంది ప్రజలకు పైగా సందర్శకులు హాజరవుతున్నట్లు అధికారులు అంచనా వేశారు. తిరునాళ్లకు సంబంధించి అధికారులు పోలీసులు ఎంత కృషి చేసినప్పటికీ తిరునాళ్లకు పోటెత్తిన సందర్శకులకు, ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. కొండకు పోయే అనేక మార్గాలను విస్తరించి మరమ్మతులు చేపట్టి వచ్చే వాహనాలు ఒక వైపు పోయే వాహనాలు మరోవైపు అంటూ అధికారులు పోలీసులు విధించిన ఆంక్షల పట్ల కొన్ని గంటల పాటు సమర్థవంతంగా అమలు చేసిన పోలీసులు కొండకు పోటెత్తిన జన హెూరుతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు. విఐపి పాస్‌లు ఎక్కువుగా ఇవ్వడంతో సామాన్య ప్రజలు స్వామి దర్శనం కోసం ఇబ్బందులు పడ్డారు.

శుక్రవారం నుండి సందర్శకుల రాక అధిక సంఖ్యలో ఉండగా శనివారం తెల్లవారుజాము నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు కోటప్పకొండ ప్రాంతం రోడ్లు కిక్కిరిసిపోయాయి. వైసిపి వర్గీయులు ఏర్పాటు చేసిన ప్రభలపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హాజరై నిర్వహకులను అభినందించారు. కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఏడాది జరిగే శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

ట్రాఫిక్‌తో తిరునాళ్ళకు వెళ్ళకుండానే వెనుదిరిగిన సందర్శకులు

పోలీసుల నిబంధనలు మేరకు విద్యుత్ ప్రభలపై అస్లీలతకు తావు లేకుండా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్ణిత సమయంలో ముగించడంతో ఆదివారం తెల్లవారుజామున తిరునాళ్లకు వచ్చిన ప్రజలు ఒక్క సారిగా వెనుదిరిగారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి కొండకు మొక్కుబడి ప్రభలు తెల్లవారుజామున 5 గంటల తర్వాత కొండకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మొక్కుబడి ప్రభల నిర్వాహకులు కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

మేళ తాళాల నడుమ వెనుదిరిగిన ప్రభలు

కొండ నుంచి వెను తిరిగిన ప్రభలతో ఆదివారం



విద్యుత్ కాంతులతో అలంకరించిన ప్రభలు

సాయంత్రం వరకు అధిక సంఖ్యలో కోటప్పకొండ నుండి బయలుదేరి నరసరావుపేట పట్టణంలో ఊరేగింపుగా మేళ తాళాలతో డీజెలు నడుమ యువత ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. 3 రోజుల పాటు జరిగిన వేడుకల సందర్భంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన చిరు వ్యాపారులకు ఉపాధి లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభలు వెనుదిరిగే క్రమంలో ప్రభల నిర్వహిస్తున్న సాస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు పట్టణ ప్రజలు; మహిళలు ఉత్సాహం చూపించారు. వెనుదిరిగి ప్రభల వద్ద ఎటువంటి వివాదాలకు మరియు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆదివారం మధ్యాహ్నం నుండి నరసరావుపేట పట్టణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బాపట్ల జిల్లా అద్దంకికి చెందిన యువకుడి, ఆర్టీసీ బస్సు ఉప్పలపాడు గ్రామం వద్ద యువకుడు మృతి చెందిన ఘటన మినహా ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు



ప్రజాశక్తి-తెనాలి

స్థానిక రైల్వే స్టేషన్‌లో ఆదివారం రైల్వే పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఫతే ఆలీభేగ్, జిఆర్పీ ఎస్ఐ టి శ్రీనివాసరావు నేతృత్వంలో సిబ్బంది ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. ప్లాట్ ఫారాలు, వెయిటింగ్ హాల్స్‌లో ఉన్న అనుమానితులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. తనిఖీల్లో ఎస్ఐ సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి,- తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో ఆదివారం సాయంత్రం తాడేపల్లి పోలీసులు కోడిపందాల స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించారు. ఐదుగురు జూదరులను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి ఒక కోడిని స్వాధీనం చేసుకున్నారు.

ఫ్యాన్సీ షాపులో చోరీ

ప్రజాశక్తి తెనాలి

షాపులో చోరీ జరిగిన ఘటనపై పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం బోస్‌రోడ్డులోని కార్తికేయ ఫ్యాన్సీ స్టోర్‌లో చోరీ జరిగింది. ఈనెల 17న మూసి ఉన్న షాపు తాళాలు పగుల గొట్టి రూ.14వేల నగదును దుండగులు అపహరించారు. షాపు యజమాని పిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు.



అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ ఆనంద్‌కుమార్

ఎస్ఐ పరీక్ష అభ్యర్థులకు ఎస్ఐ సాయం

ప్రజాశక్తి - చేబ్రోలు

ఎస్ఐ పరీక్ష రాసేందుకు వస్తున్న ఎస్ఐ అభ్యర్థులను పరీక్షకు కొద్ది సమయం మాత్రమే ఉండటంతో ఎస్ఐ కె.ఆనంద్ వారిని పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చి సాయం అందిచారు. అభ్యర్థులు నారకోడూరు జంక్షన్ దగ్గర ముగ్గురు మంగళగిరి నుండి వచ్చి ఆటో కోసం ఎదురు చూస్తున్నారు. పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి 5 నిముషాలు సమయం మాత్రమే ఉండగా,అక్కడే డ్యూటీలో ఉన్న పోలీస్ వారు వారిని గమనించి , వారిని పోలీస్ వాహనంలో ఎక్కించుకుని ఐదు నిమిషాలలో పోలీస్ సైరాన్‌తో సరైన సమయానికి పరీక్షా కేంద్రానికి తీసుకుని రావటం జరిగిందని చేబ్రోలు పోలీసులు తెలిపారు. ఆ అభ్యర్థులు పోలీస్ వారికి కృతజ్ఞత తెలిపి పోలీస్ ఉద్యోగం వస్తే ఖచ్చితంగా ప్రజలకు మంచి సేవచేస్తామని చెపుతూ పరీక్ష హాల్‌లోకి వెళ్ళటం ఎంతో సంతోషన్ని ఇచ్చిందని ఎస్ఐ ఆనంద్ తెలిపారు.



కలెక్టర్ బంగ్లా చివరి దశ పనుల పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టర్ బంగ్లా చివరి దశ పనులను కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం పరిశీలించారు. కలెక్టర్ బంగ్లాకు రెండు వైపులా ఉన్న మురుగు కాలువలను మరింత మెరుగుపరిచి, వాటిపై పగడ్బందీగా మూతలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్రను ఆదేశించారు. సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కారణంగా వినియోగంలో లేకపోవడంతో వెంటనే దీనికి మరమ్మతులు చేయించడమో లేక కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ డిఇ ఏడు కొండలుకు సూచించారు. బంగ్లాలో కొనసాగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్,అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కలెక్టర్ బంగ్లా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రహదారులు, భవనాల శాఖ రాజా నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ పోటీలకు

రాష్ట్ర జట్టు ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు రాష్ట్ర స్థాయి జట్టును ఎంపిక చేశారు. సత్తెనపల్లి పవర్ హౌస్ ఫిట్నెస్ సెంటర్‌లో రాష్ట్ర స్థాయి జట్టును పల్నాడు జిల్లా కార్యదర్శి పసుపులేటి సురేష్ ప్రకటించారు. ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు జమ్మూలో జరగనున్న జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని అన్నారు. జూనియర్ విభాగం నుండి ఎం.రాహుల్ గౌతం, ఎం. అనూష, సీనియర్ విభాగం నుండి ఎస్ కె నజీర్ ఎంపి కయ్యారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు జిమ్మి రాజు, క్రీడాకారులు జి.ఆనంద్, జి.రమేష్, ఎస్.మణిరత్నం టి.శంకర్, ఎం.మదన్,షేక్ జానీ, సయ్యద్ మస్తాన్, ఎగ్జి క్యూటివ్ మెంబర్ ఎం.సాంబశివరావు, శాంతయ్య పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

ప్రజాశక్తి-మాచర్ల



స్థానిక అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ కంటి వైద్యశాల డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని పల్నాడు జిల్లా వ్యవ సాయ సలహా మండలి సంఘ అధ్యక్షులు సాయి మార్కం డేయరెడ్డి ప్రారంభించారు. శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వ ర్యంలో మాచర్ల పట్టణంలో పలువైద్య శిబిరాలు జరిగాయని వారి సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. 200 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 120 మందికి ఆపరేషన్ అవసరమైనట్లు వైద్యులు నిర్ధారించారు వాసవి క్లబ్ నాయకులు మేడం నాగేశ్వరరావు ఓరుగంటి చెన్నకేశవరావు జె వికెఎస్ ప్రసాద్, ఎం. వెంకటలక్ష్మి,నరసింహారావు పాల్గొన్నారు.

రూ.100 కోట్ల ప్రభుత్వ భూమి హాంఫట్?

భూముల ధరలకు రెక్కలు రావడం తో రియల్ ఎస్టేట్ మాఫియా రెచ్చి పోతోంది. పాలకులు, అధికారులను గుప్పెట్లో పెట్టుకుని రెవెన్యూ రికార్డులను తారు మారు చేసి కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను సైతం మింగేస్తు న్నారు. వినుకొండ పట్టణంతోపాటు పది కిలోమీటర్ల లోపు ఉన్న గ్రామాల పరిధిలో భూములకు ధరలు పలకడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను ఆయా గ్రామాల భూములపై పడింది. వ్యవసాయ భూము లను వ్యవసాయేతర భూములుగా మార్చి, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు చేస్తూ సెంట్ రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు విక్ర యిస్తున్నారు.

- **జాతీయ హైవే పక్కనే 50 ఎకరాల చుక్కలు, ప్రభుత్వ భూములు**
- **ఎకరం రూ.2 కోట్లకు విక్రయాలు**
- **మూడేళ్ల ఏళ్ల క్రితం ప్రభుత్వ భూములుగా ప్రకటించిన ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు**
- **భూముల అన్యాక్రాంతంపై లోకాయుక్తలో కేసు**

ప్రజాశక్తి-వినుకొండ

జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న భూములకు ధర అధికంగా పలుకుతోంది. దీంతో, ఆయా భూముల్లో లోపాలున్నా, కుంట, వాగు, ప్రభుత్వ భూములు అయి నప్పటికీ రెవిన్యూ రికార్డులను సైతం సరి చేసి మరి వెంచర్లుగా మార్చుకొని అమ్మేస్తున్నారు. వినుకొండ జాతీయ రహదారికి పక్కన ఐదు కిలోమీటర్ల లోపు ఎకరం రూ.2 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు పలుకుతోంది. దీంతో, వినుకొండలోని పాలకులకు, అధికారులకు రియల్ ఎస్టేట్ కాసుల వర్షం కురిపిస్తోం దనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వినుకొండ పట్టణం, మార్కాపురం రోడ్డు, పసుపులేరు బ్రిడ్జి పక్కనే కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిని ఆనుకొని సుమారు 50 ఎకరాలు ఉంది. ఇందులో అధిక శాతం చుక్కల భూమి కాగా, అసైన్డ్, కుంట, ప్రభుత్వ భూములు ఉన్నాయి. 741/13 సర్వే నెంబర్లలో 37.74 ఎకరాలు చుక్కల భూమి, 720/4లో 7.70 ఎకరాలు, 717/5లో 1.78 ఎకరాలు, 739/1లో 0.66 సెంట్లు, 722/1లో చుక్కల భూములు,0.29 సెంట్లు రోడ్డు, 721లో 3.14 ఎకరాలు



కుంట పోరంబోకు భూమి ఉన్నాయి. 1954వ సంవత్సరం తర్వాత కొందరికి ప్రభుత్వం సాగు చేసుకునేందుకు పట్టాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ భూములన్నీ కూడా ఆర్ఎస్ఆర్ దాఖల చుక్కలు, కుంట, ప్రభుత్వ భూములుగా ఉన్నాయి. 2005లో సమాచార హక్కు చట్టం ప్రకారం కొందరు వ్యక్తులు తీసుకున్న సమాచారంలో రెవిన్యూ అడంగళ్‌లో ప్రభుత్వ భూములుగా ధ్రువీకరిస్తూ అధికారులు పత్రాలు అందజేశారు.

2011లో అప్పటి ఆర్డీవో ఈ భూములపై విచారణ జరిపి ప్రభుత్వ, చుక్కల భూములుగా నిగ్గు తేల్చారు. 2016లో ప్రభుత్వ నిషేధిత జాబితా 22(ఏ)లో ఈ సర్వే నెంబర్లు నమోదయ్యాయి. కానీ, అప్పటి నుంచి 2019 వరకు రెవిన్యూ రికార్డులు తారుమారైనట్లు తెలుస్తోంది. తహశీల్దార్ కార్యాలయంలో ఒక అధికారి ఈ భూములకు గత 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, వాటి ఆధారంగా ఇటీవల రెండేళ్ల క్రితం కొందరు అధికార పార్టీ నేతల సహకారంతో జిల్లా ఉన్నతాధికారులపై ఒత్తిళ్లు తెచ్చి 22(ఏ) రికార్డులో నుంచి కొంత భూమిని తొలగించినట్లు కూడా తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ భూముల క్రయవిక్రయాలు జరగటం, గతంలో రెవెన్యూ అధికారులు అభ్యంతరం తెలపడంతో కొందరు కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తుంది. కోట్ల రూపాయల విలువచేసే ఈ భూములు వివాదాస్పదంగా



మారడంతో ఇటీవల రియల్ ఎస్టేట్ మాఫియా జొరబడి తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరిగి ఎకరం రూ.2 కోట్లకు విక్రయాలు జరిపినట్లు సమాచారం. అంటే సుమారు రూ.100 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి స్వాహా అయినట్లే. 2020లో ఆ భూమిని కొందరు వ్యక్తులు కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ వేసి విక్రయించేందుకు యత్నించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆ ప్రయత్నాన్ని అడ్డుకుని ఆక్రమణలు తొలగించారు. అదే సమయంలో, అప్పటి తహశీల్దార్ అనిల్ కుమార్ సమక్షంలో రెవెన్యూ రికార్డులు చూపి మరి ప్రకటించారు.

నాడు అక్రమమని చెప్పిన భూములనే నేడు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్నారు. నాడు ఆక్రమణలు ఆపిన ఎమ్మెల్యే ఇప్పుడు కూడా జోక్యం చేసుకొని అక్రమ విక్రయాలను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలి. లేకపోతే పట్టణంలో ప్రచారంలో ఉన్న ట్టుగా పసుపులేరు బ్రిడ్జి పక్కన భూమి విషయంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తే అవకాశం ఉంది.

విచారణ చేస్తున్నాం: తహశీల్దార్

పట్టణంలోని పసుపులేరు బ్రిడ్జి పక్కన గల చుక్కల భూములు, కుంట, ప్రభుత్వ భూములకు సంబంధించి విచారణ చేస్తున్నామని వినుకొండ తహశీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. నిషేధిత ప్రభుత్వ భూముల జాబితాలో ఉన్న సర్వే నెంబర్లు 2019లో తమ వద్ద ఉన్న రెవిన్యూ రికార్డుల ఆధారంగా మారి ఉం టుందని చెప్పారు. ప్రస్తుతం ఈ భూముల వివాదం లోకాయుక్తలో నడు స్తోందని, సమాధానం ఇవ్వమని కోరగా తాము కొంత సమయం అడిగినట్లు తెలిపారు. రెవిన్యూ పరిధిలోని రికార్డుల ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమాధానమిస్తామన్నారు. చుక్క ల భూములు కొన్ని రెగ్యులేషన్ అయ్యా యని, సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తెలుస్తోందని చెప్పారు. విచారణ పూర్తయిన తర్వాత నివేదిస్తామని వివరించారు.

గాయపడ్డ కార్మికుడికి పరామర్శ

ప్రభుత్వం లక్ష రూపాయల పరిహారమివ్వాలి: సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పని ప్రదేశంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన భవనిర్మాణ కార్మికుడు, పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పట్టణ అధ్యక్షులు గొట్టిపాటి సాల్మన్ రాజుకు ప్రభుత్వం లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం మండలంలోని పాకాలపాడులో కాలని ఇళ్ల నిర్మాణంలో ఇంటికి సెంట్రింగ్ చెక్క పెడుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో అతని ఎడమ చేతికి తీవ్రంగా గాయమైంది. గాయపడ్డ సాల్మన్ రాజును నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చెయ్యి విరగడంతో రాడ్లు వేసి చికిత్స చేశారు.

అనంతరం సత్తెనపల్లిలోని వెంకటపతి కాలనీలోని ఆయన ఇంటికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రసాదరావు, తోటి కార్మికులతో కలిసి సాల్మన్ రాజును పరామర్శించారు. తాము అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా నల్లూరు గ్రామానికి చెందిన సాల్మన్ రాజు కుటుం బం పదేళ్ల క్రితం బతుకుదెరువు నిమిత్తం సత్తెన పల్లికి వలస వచ్చారని చెప్పారు. సెంట్రింగ్ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారన్నారు. తన కుమా రుడు రెండేళ్ల క్రితం సెంట్రింగ్ పని చేస్తూ జారి పడి ప్రమాదానికి గురై మృతి చెందాడని, అతని భార్య ముగ్గురు చిన్న పిల్లలను సాల్మన్ రాజు సంరక్షిస్తు న్నట్లు చెప్పారు. ప్రస్తుతం సాల్మన్ రాజు ప్రమా దానికి గురై వికలాంగుడు కావడంతో ఆ కుటుం బాన్ని సంరక్షించే వారు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం రోడ్డున పడకుండా ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించి ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. సాల్మన్‌రాజును పరామర్శించిన వారిలో సంఘం పట్టణ గౌరవాధ్యక్షులు రామారావు, కె. బాల,కె.రాజేష్, కోట ఆంజనేయులు ఉన్నారు.




సాల్మన్ రాజును పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పెదనందిపాడు లో రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన మండల సదస్సులో అజయ్ కుమార్ మాట్లాడారు. 2014 ఎన్నికల ముందు ప్రధాన మంత్రి తాను అధికారంలోకి వస్తే రైతులకు ఆదాయం రెట్టింపు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దిగజారే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. గత బడ్జెట్లో కంటే ఈ ఏడాది బడ్జెట్లో రూ.28 వేల కోట్లు నిధులు తగ్గించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలందరికీ పనులు కల్పించే ఉపాధి హామీ పథకంకు రూ.30 వేల కోట్లు నిధులు తగ్గించారన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతంలో వలసలు పెరిగి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. పంటలకు మద్దతు ధర ప్రస్తావనే లేదన్నారు. ఎరువులు వ్యవసాయ పరికరాలకు సంబంధించి ధరలు అధికంగా పెంచారని, క్రాప్ ఇన్సూరెన్స్కు కూడా నిధులు తగ్గించారన్నారు. గతంలో పెట్టిన పీఎం కిసాన్ పథకం కూడా నిధులు తగ్గించి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ చేతుల్లోకి పెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను నిరోధించేందుకు రకరకాల చట్టాలను తీసుకొచ్చారన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో మతాలను రెచ్చగొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు జరుగుతున్నాయని, వీటిని నిరోధించడానికి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసంఘాల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు చుక్కా యానాదులు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, రైతు సంఘ నాయకులు కుర్రా హరిబాబు, సీఐటీయూ మండల కార్యదర్శి ఫణిదపు భువనేశ్వరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మద్దూరి రమణ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యశ్వంత్ పంచాయతీ కార్మిక సంఘ నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

బిల్డింగ్ మెటీరియల్ ధరలను అదుపు చేయాలి

క్రిస్టియన్ పేటలో కరపత్రం ఆవిష్కరణలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ



ప్రజాశక్తి-తాడేపల్లి

ఇబ్బడిముబ్బడిగా పెరిగిన సిమెంట్,ఇనుము, ఇసుక తదితర బిల్డింగ్ మెటీరియల్ ధరలను ప్రభుత్వం అదుపులోకి తీసుకురావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ డిమాండ్ చేశారు. ఆదివారం తాడేపల్లి పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో సిఐటియు కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ మెటీరియల్ ధరలు పెరగడంతో కార్మికులకు పనులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అలాగే, తాడేపల్లి మండలంలోని ప్రాతూరు, చిరావూరు ఇసుక క్వారీలను తెరచి ఇసుకను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ క్వారీల మీద ఆధారపడ్డ వందలాది కుటుంబాలు పనుల్లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ పనులు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేవని విమర్శించారు. పనుల్లేక భవననిర్మాణ కార్మికులు దయనీయస్థితిలో ఉన్నారని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ప్రభుత్వం వేరే పథకాలకు మళ్లిస్తోందని మండిపడ్డారు. నిర్మాణ కార్మికుల నుండి వసూలైన సొమ్మును వారికే వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, సిహెచ్ భుజంగరావు, చంద్రశేఖర్, శ్యామ్, కె.బాబూరావు, ఐ.ఇసాక్, కె.లక్ష్మి, వి.శాస్త్రి, డి. చినదుర్గారావు పాల్గొన్నారు.

మాతృభాష అంటే మమకారం

ప్రజాశక్తి-గుంటూరు

మాతృ భాష అంటే మమకారం, మాధుర్యం అని సాహితీవేత్త, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ యశస్వి అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని సర్వీస్‌హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం అమరావతి సాహితీమిత్రులు నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో యశస్వి పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 21న మాతభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృభాష ప్రాధాన్యం గురించి వివరిస్తూ మన సంస్కృతి, మన విలువలు నిలవటానికి మాతృభాష వ్యవహారంలో నిత్యం కొనసాగుతూనే ఉండాలని అభిలషించారు. మానసిక శక్తుల్ని మాతృభాష మాత్రమే పూర్తిగా వికసింపచేస్తుందన్నారు. మాతృభాష నేర్చినవారే ఇతర భాషలూ సులభంగా నేరుస్తారన్నారు. ప్రముఖ సాహితీవేత్త అద్దేపల్లి భరత్‌కుమార్ కిరణాల సంపుటి 'పేస్ బుక్ చమక్కులు' గ్రంథాన్ని డాక్టర్ రమణ యశస్వి ఆవిష్కరించారు. అమరావతి సాహితీమిత్రులు సంస్థ అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో 'పేస్ బుక్ చమక్కులు' గ్రంథం గురించి డాక్టర్ పి.వి. సుబ్బారావు సమీక్షించారు. సభలో ఈ మాసం కవిగా గోగినేని రత్నాకరరావు పాల్గొని వివిధ అంశాల మీద రాసిన కవితలు వినిపించారు. ప్రముఖ కవి అడిగోపుల వెంకటరత్నం రచించిన 'కొత్త గాలి' కవితల సంపుటి గురించి డాక్టర్ రావి రంగారావు ప్రసంగించారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా భాష ప్రాధాన్యం గురించి షేక్ కాసింబీ కవి సమ్మేళనం నిర్వహించారు. డాక్టర్ రామశర్మ, తాటికోల పద్మావతి, యక్కంటి పద్మావతి, ఇ. చంద్రయ్య, గోలి హనుమచ్ఛాస్త్రి, మన్నం వెంకట గురువు, సయ్యద్ జానీ బాషా, మేళ్లచెరువు మాధవి, చందు నాగేశ్వరరావు, కొణతం నాగేశ్వరరావు, డాక్టర్ మైలవరపు లలితకుమారి, మొవ్వా సుబ్బారావు, గోలి మధు, తదితరులు కవితలు వినిపించారు. ఈ మాసం కవి"గా పాల్గొన్న గోగినేని రత్నాకరరావును, అద్దేపల్లి భరత్‌కుమార్‌ను ఎస్‌హెచ్‌ఓ వ్యవస్థాపకులు డాక్టర్ టి.సేవాకుమార్, సుఖవాసి మల్లికార్జునరాయశాస్త్రి, డాక్టర్ వుయ్యూరు లక్ష్మీ నరసింహారావు, రావిరంగారావు సన్మానించారు.



'పేస్ బుక్ చమక్కులు'పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ రమణాయశశ్వి, రావి రంగారావు తదితరులు

అంతర్జాతీయ స్ట్రోక్ కాన్ఫరెన్స్‌లో సైంటిఫిక్ డాక్టర్ విజయ పేపర్ ప్రజెంటేషన్

ప్రజాశక్తి-గుంటూరు

అమెరికాలోని, డెల్లాస్ నగరంలో నిర్వహించిన 25వ అంతర్జాతీయ స్ట్రోక్ కాన్ఫరెన్స్ 2023లో గుంటూరు లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరోసైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ పి.విజయ పాల్గొని 'ఎకనామిక్ స్ట్రోక్‌కేర్ మోడల్'పై ప్రత్యేక పరిశోధన పత్రాన్ని సమర్పించారని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రాఘవ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుండి 10వ తేదీ వరకూ జరిగిన ఈ సదస్సులో 17 కేటగిరీల కింద బ్రెయిన్ స్ట్రోక్‌కి సంబంధించిన ప్రాథమిక, క్లినికల్, ట్రాన్స్‌లేషనల్ సైన్స్ గురించి చర్చించటం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ పక్షవాతంపై పోరాటంలో ప్రధాన పురోగతి ప్రదర్శించిందని డాక్టర్ విజయ అన్నారు. ఆసక్తికరమైన పరిశోధనా ఫలితాలలో కొన్ని స్త్రీలకు పక్షవాతం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని, పక్షవాతం నుండి కోలుకునే శాతం పురుషుల కంటే తక్కువని తేలిందని అన్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకూ పక్షవాతాన్ని నిర్ధారించవచ్చని, చికిత్స చేయొచ్చన్నారు. వాయుకాలుష్యానికి దీర్ఘకాలికంగా గురవటం వల్ల రీ అడ్మిషన్ రేటు పెద్ద వయస్సు వారిలో రిస్క్ ఫ్యాక్టర్‌గా గుర్తించబడిందన్నారు. తీవ్రమైన పక్షవాతాలలో మెదడులోకి వెళ్లి, పరికరాల ద్వారా క్లాట్‌ను వెలికి తీసే చికిత్సలతో మంచి ఫలితాలు వస్తాయని నిర్ధారించారన్నారు. వార్నింగ్ ఎటాక్ తర్వాత స్ట్రోక్ ప్రమాదం 17.5 శాతం ఎక్కువగా ఉంటుందని, సగం మందికి రెండ్రోజుల్లో ప్రమాదం ఉంటుందన్నారు. ఎమర్జెన్సీ ఎవాల్యుయేషన్, మేనేజ్‌మెంట్‌తో పెద్ద పక్షవాతాలను ఆపగలవని, ఎంఎస్‌యు(మొబైల్ స్ట్రోక్ యూనిట్‌లో చికిత్స పొందిన రోగుల అధ్యయనంలో స్ట్రోక్ ప్రారంభైన 36 నిముషాలకే న్యూరో ఇన్‌ఫ్లమేటరీ క్యాస్కేడ్ మార్పులు వేగంగా పురోగమిస్తున్నట్లు పరిశోధనలో తేలిదందన్నారు.



21న రెడ్‌బుక్ డేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

'రెడ్ బుక్ డే' సందర్భంగా ఈ నెల 21 సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేట 2/7లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం సమావేశ మందింలో 'శ్రీశ్రీ మహాప్రస్థానం-సామాజిక దృక్పథం' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామరావు తెలిపారు. చర్చాగోష్టిని ప్రముఖ అభ్యుదయ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ ప్రారంభిస్తారని, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తారని తెలిపారు. కావున కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు, లౌకికశక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 'చదువుదాం-సమాజాన్ని మారుద్దాం' అనే నినాదంతో శ్రీశ్రీ సాహిత్యాన్ని విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు.



సుందరయ్యనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ ంలోని సుందర య్యనగర్‌లో మాలకొం డారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బిపి,షుగర్, ఇతర వ్యాధులకు రామ్ హాస్పటల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు ఉచితం గా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాలకు తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా వైద్యుల బృందానికి మహాప్రస్థానం పుస్తకాన్ని బహూకరించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు, స్థానిక నాయకులు కె.కరుణాకర్‌రావు, సిహెచ్ భుజంగరావు, శేఖర్, ఎస్‌కె బాషా, కె.ప్రభాకర్, వి.రామకృష్ణ, కొండబాబు, కె.సుధ, కె.బేబి పాల్గొన్నారు.



క్రీడాకారుల్ని అభినందిస్తున్న రాయపాటి రంగారావు, తదితరులు

షటిల్ బ్యాడ్మింటన్‌లో గుంటూరు క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ స్టేట్ ఛాంపియన్‌షిప్, పొద్దుటూరు, నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్, జైపుర్‌లో గెలుపొందిన గుంటూరు జిల్లాకు చెందిన విజేతలను గుంటూరు జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రాయపాటి రంగారావు, సెక్రటరీ దామచర్ల శ్రీనివాసరావు అభినందించి సత్కరించారు. పొద్దుటూరులో జరిగిన ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్‌లో 40 ప్లస్ ఉమెన్స్ డబుల్స్‌లో జెపి సౌజన్య, జి.కష్ణప్రియ, 40 ప్లస్‌మెన్స్ డబుల్స్‌లో బి.సతీష్‌చంద్ర, బండారు రాము, 35 ప్లస్‌మెన్స్ సింగిల్స్‌లో జి.జితేంద్ర కుమార్, 35 ప్లస్ మిక్స్‌డబుల్స్‌లో జి.జితేంద్ర, జి.కష్ణప్రియ, 35 ప్లస్ మెన్స్ డబల్స్‌లో జి.జితేంద్ర, ఏ.చంద్రశేఖర్, 60ప్లస్ మెన్స్ డబుల్స్‌లో గార్లపాటి ఆర్కే, జి.శ్రీనివాసరావు, గెలుపొందారు. రాజస్థాన్, జైపూర్‌లో జరిగిన నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో 17ప్లస్ ఏ.భార్గవ్‌రామ్, జి.విశ్వతేజ, 17ప్లస్ మిక్స్ డబుల్స్‌లో ఏ.భార్గవ్ రామ్, ప్రగతి గెలుపొందారు. క్రీడాకారుల్ని అభినందించిన వారిలో గుంటూరు జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సంపత్ కుమార్, వేణు, రమేష్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి 'జగనన్న'నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఉగాది నాటికి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారుల చేత గృహ ప్రవేశాలు చేయించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాం బాబు అధికారులను ఆదేశించారు. సత్తెన పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమా వేశం ఎంపిపి యలవర్తిపాటి జైబున్ బీ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అంబటి రాం బాబు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమ లవుతున్న సంక్షేమ పథకాలను సభ్యులకు వివరించారు.

సమావేశంలో ఎంపిడిఓ జివి సత్య నారాయణ, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.విజయ భాస్కర్‌రెడ్డి, ఎడిఎ శ్రీధర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఎడి ఎం .శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇన్‌ఛార్జి డిఇ శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు



ఎమ్మెల్యే పిన్నెల్లి పరామర్శ

ప్రజాశక్తి-రెంటచింతల

మృతుల కుటుంబాలకు అండగా ఉండి వారిని అన్ని విధాల ఆదుకుంటామని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తుమ్మురుకోటకు చెందిన షేక్ నన్నే సాహెబు, షేక్ లాలు సాయిబు మృతి చెందారు. వారి భౌతిక కాయాలను సందర్శించిన ఎమ్మెల్యే, పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపిపి దాసరి చౌడేశ్వరి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



అచ్చంపేటలో ప్రతి ఇంటకీ సురక్షిత నీరు

ప్రజాశక్తి-అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేట ఒకటో సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూర పాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. తొలుత మసీదులో ప్రత్యేక ప్రార్ధ నలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం పేరంటాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహిం చారు. మూడున్న రేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరించే కరపత్రాలు ప్రతి ఇంటికి అందజేశారు. సంక్షేమ పథకాలు, వాటి అమలు గురించి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్చంపేట పంచాయతి పరిధిలో సుమారు రూ.23 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశా మన్నారు. ఒకటో సచివాలయం పరిధిలో రూ.29 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామన్నారు. అచ్చంపేటలో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి సుం ్క్షిత నీరు అందించేందుకు రూ.5.83 కోట్ల నిధులు మం జూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.



ఛత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బిసి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక నాగార్జున కాలనీలోని శివాజీ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొగల్ సామ్రా జ్యాన్ని జయించి మరాఠీ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ధీరో దాత్తుడు శివాజీ అని కొనియాడారు. నాయకులు సిహెచ్ అంకమ్మ రావు, జి.విజయ్ కుమార్, డిపిఎం రాజు, పి.హరేరామకృష్ణ, పి.రత్తయ్య, పి.భానోజి, కె.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు .

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోండి

ప్రజాశక్తి-వినుకొండ

మండలంలోని శివాపురం ఎస్సీ కాలనీలో రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన మంద ఏలియా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏలియా కుటుం బాన్ని ఆదివారం ఆయన పరామర్శించారు. మూడు ఎకరాల భూమి కౌలుకు తీసుకొని పొగాకు సాగు చేసిన చిన్న కారు కౌలు రైతు ఏలియా అని, సుమారు 10 క్వింటాళ్ల పొగాకును అమ్మేందుకు సిద్ధంగా ఉంచగా శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పొగాకు, చర్చి నిర్మాణానికి ఉంచిన 40 సిమెంట్ కట్టలు, గృహోపకరణాలు, ఇల్లు, కోష్టం మంటల్లో ఖాళీ బూడిదైనట్లు చెప్పారు.. మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక దళం వారికి సమాచారం ఇచ్చిన కోటప్పకొండ తిరుణాళ సందర్భంగా వాహనం అందుబాటులో లేకపోవడంతో పూర్తిగా కాలిపోవడంతో, సుమారు 3 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు చెప్పారు.


బాధిత కుటుంబానికి వంటసామగ్రి అందజేస్తున్న టిడిపి నాయకులు జివి ఆంజనేయులు

ఏలియాకు పరిహారం అందజేసి, ఇల్లు నిర్మించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు జీవి ఆంజనేయులు చేతుల మీదుగా ఆర్థిక సహాయం, పంట సామాగ్రి, దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు.

నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ జీవితం స్ఫూర్తిదాయకం

సత్యసాయి విద్యావిహార్‌లో విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-విజయపురిసౌత్

సత్య సాయి విద్యా విహార్ వ్యవస్థాపకులు నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ రెండవ జయంతి వేడుకలు, శ్రీ సత్యసాయి విద్యా విహార్ పాఠశాల 17వ వార్షికోత్స వం మాచర్లలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైదరాబాద్ విజ్ఞాన్ జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజ నీరింగ్ టెక్నాలజీ మాజీ ప్రెసి డెంట్ డీఎన్ రావు, జైపూర్ షుగర్ కో లిమిటెడ్ మాజీ చీఫ్ ఎగ్జి క్యూటివ్ ఎడిఎ ప్రసాద్, మాచర్ల మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలంగి నాగేశ్వర రావు హాజరయ్యారు.

ముందుగా పాఠ శాలలో నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ కు గుర్తుగా స్ఫూర్తి వనం ఏర్పాటు చేసి, అందులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ముఖ్యఅతిథులు ఆవిష్కరించారు. లక్ష్మీ ప్రసాద్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని,సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే తపన ఆయనకు ఉండేదని, ఆలోచనలతోనే వెనకబడిన పల్నాడు ప్రాంతం మాచర్లలో పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే ఆలోచనలతో శ్రీ సత్య సాయి విద్యా విహార్ ను ప్రారంభించారని వక్తలు ప్రస్తా వించారు. 2022లో 10వ తర గతిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా షీల్డులు అందజేశారు.

మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలంగి నాగేశ్వర రావు మాట్లా డుతూ తన సొంత నిధులతో పాఠశాలలో టాయిలెట్లు ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. చిరు మామిళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ ఏడో తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యా ర్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ జోళ్ళు అందజేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి పాటలకు సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో సాయి ఎడ్యుకేషనల్ వైస్ ప్రెసిడెంట్ జె.శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ కన్వీనర్ ఎ.అనిల్ కుమార్, ఎ.శివాజీ, ఎన్. దుర్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడండి

ప్రజాశక్తి-పెదకూరపాడు : ప్రజా సమస్యలపై అన్ని పక్షాల వారు కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని వక్తలు అభిప్రాయపడ్డారు. 'మానవత-నైతికత' అనే అంశంపై స్థానిక మదర్సాలో ఆదివారం చర్చ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు తమను తాము సంస్కరించు కోవాలని, పాశ్చాత్య పద్ధతులు వీడి, మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించా లన్నారు. సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. కార్యక్రమంలో విద్యా, రాజకీయ ఆధ్యాత్మిక ,న్యాయ పత్రికారంగానికి చెందిన దాదాపు 30 మంది చర్చలో పాల్గొని తమ అబి .ప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఖాసిం ఖాన్, గ్రామ పెద్దలు ఎ. రమేష్, గోపాలరావు, ఆంజనేయులు, ముంతాజ్, న్యాయవాది బాలిషైద్ తదితరులు పాల్గొన్నారు .


రేపు వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-విజయపురిసౌత్: ఈ నెల 21 వ తేదీన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం స్థానికంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఆడెపు కోటయ్య ఆదివారం తెలిపారు. ఉదయం 11 గంట లకు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణమహోత్సవం, మధ్యాహ్నం 12:30 గం టలకు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా వీర బ్రహ్మేంద్రస్వామి మునిమనవడు, కాబోయే పీఠాధిపతి నొస్సం వెంకట్రాద్రిస్వామి, భార్య ఉమాదేవి దంపతులు హాజరుకానున్నట్లు తెలిపారు.

తారకరత్నకు టిడిపి నివాళి

ప్రజాశక్తి-నరసరావుపేట

సినీ, రాజకీయ రంగాల్లో మంచి భవిష్యత్తు ఉన్న నందమూరి తారకరత్న అకాల మరణం వారి కుటుంబంతో పాటు తెలుగు సినిమా రంగానికి, టిడిపికి తీరని లోటని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తారకరత్న అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. తారక ్రత్న తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.


పెదనందిపాడులో..



సత్తెనపల్లిలో..

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో తారకరత్న సంస్మరణ సభ నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి ఏర్పాటు చేసిన ఈ సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ యెలినేడి రామస్వామి పాల్గొన్నారు. తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చౌట శ్రీనివాసరావు, బి . చంద్రశేఖర్, కటకం రామకృష్ణ , జి శ్రీనివాసరావు, వక్కింటి అజయ్ , జాన్ బాబు, సిఖా కొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో నర్రా బాలకృష్ణ, రావి శివరామకృష్ణయ్యల ఆధ్వర్యంలో తారకరత్న చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఇటీవల పాలపర్రులో ఎన్టీఆర్ విగ్రహా విష్కరణలో పాల్గొన్న తారకరత్న పెదనందిపాడులో సందడి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. డి.నాగరాజు, ఎం.సుబ్బారావు, ఎం.చెంచయ్య, పి.వెంకటప్పయ్య, జి.శ్రీను, ఎన్. గోపి, ఎన్.శ్రీను, ఇశ్రాయేలు పాల్గొన్నారు .

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
సోమవారం 20 ఫిబ్రవరి 2023

మొక్కజొన్నలో రసాయనిక ఎరువుల తాండవం

- దిగుబడి కోసం ఎక్కువ మోతాదులో వాడకం
- గుల్లబారిపోతున్న వ్యవసాయ భూములు
- భూసారం తగ్గిపోతుందంటున్న వ్యవసాయ నిపుణులు


మండలంలోని పరిసర ప్రాంతాల్లోని మొక్కజొన్న పంట

ప్రజాశక్తి - దుగ్గిరాల

మొక్కజొన్నలో రసాయనికి ఎరువుల వాడకం అధికంగా పెరిగిపోతుంది. విత్తనం వేసిన దగ్గర నుంచి పైరు చేతికొచ్చేదాకా ఎరువులు వాడుతూనే ఉంటున్నారు. అధిక దిగుబడి కోసం ఈ రసాయనిక ఎరువులు వాడుతున్నారు. అయితే రసాయనిక ఎరువులు వాడి సారవంతమైన భూములను గుల్లబారిపోయేలా చేసి భూమి సారం తగ్గిస్తున్నారని, రాబోయే తరాలకు సారవంతమైన నేలను అందించలేమని పలువురు వ్యవసాయరంగ నిపుణులు వాపోతున్నారు.

గతంలో సహజసిద్ధమైన ఎరువులు పశువుల పేడ, పెంటపోగు వాడి పంటలు పండించేవారు. ప్రస్తుతం అధిక దిగుబడి కోసం రైతులు రసాయనిక ఎరువుల బాట పట్టారు. ఎకరాకు 12 నుండి 10 బస్తాల వరకు వాడాల్సి ఉండగా 12 నుంచి 15 బస్తాల ఎరువులు వాడినట్లు రైతులు తెలిపారు దీనివలన భూసారం , దిగుబడి,న ాణ్యత తగ్గటమే కాక పైరుకు పోషకాలు లభించక చీడపీడన బారిన పడే ప్రమాదం ఉందని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. పంట మార్పిడి చేయాలని, రెండో పంటగా రబీలో మినుము వేయమని పదేపదే వ్యవసాయాధికారులు కోరుతున్నప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించడం లేదు.


పంట పొలాలకు ఎడ్ల బండిపై తరలిస్తున్న ఎరువులు

గుంటూరు తూర్పు ప్రాంతం డెల్టాలో ఖరీఫ్, రబీ, మొక్కజొన్న జొన్న పంటలకు అత్యధికంగా పండిస్తుంటారు. దుగ్గిరాల మండల పరిధిలో 22 వేల ఎకరాలు మాగాణి భూములు ఉండగా అత్యధికంగా 20వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగుతుంది. మిగిలిన 2వేల ఎకరాలు జొన్న సాగు చేస్తున్నారు. అయితే ఈ పంటలను అత్యధికంగా రసాయనికి ఎరువులతోనే సేద్యం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 3 రెట్లు ఎరువుల అమ్మకాలు జరిగాయని వ్యాపారస్తులు వాపోతున్నారు. మొక్కజొన్న విత్తనాలు నాటిన తర్వాత 20 రోజులకు ఒకసారి, 15 రోజులకు ఒకసారి, మళ్లీ 12 రోజుల విరామం తర్వాత ఎరువులు వేస్తారు. అయితే ఈ ఎరువుల వాడకం పంట పైరును బట్టి వాడాలి. మొదటి విడతగా యూరియా డిఏపి వాడిన తరువాత రెండోసారిగా 20-20 వాడతామని, చివరి సారిగా పోటాష్‌ను వాడుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు. డిసెంబర్, జనవరి నెలలో విత్తనాలు నాటిన పంటలు వివిధ దశల్లో ఉంది. అయితే డిసెంబర్‌నెలలో కురిసిన వానలకు విత్తనాలు పాడైపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం పోలాల్లో ఉన్న పంటకు రైతులు బోర్లు సాయంతో నీటి తడుపులు పెడుతున్నారు. గతేడాది రబీ, మొక్కజొన్న క్వింటాళ్లకు రూ.1900-2000 వరకు ఉంది. ప్రస్తుతం వీటి ధర రూ. 2,100-2,200 వరకు గిట్టుబాటు ధర ఉంది. మొక్కజొన్న దిగుబడి 35 నుండి 40 బస్తాలు ఉండగా ఈ ఏడాది అధిక దిగు బడి వస్తుందని, ఎటు వంటి చీడ పీడల భారిన పడలేదని ఆశా భావం వ్యక్తం చేస్తు న్నారు.


దుకాణాల నుంచి ఎరువులను ట్రాక్టర్‌పై వేస్తున్న రైతులు


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -మంగళగిరి:మంగళగిరి కొండ వెనుక టెంపుల్ హిల్ ఎకో పార్క్ వద్ద నుండి ట్రెక్కింగ్ మార్గం ద్వారా గండాలయ స్వామి వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ఆదివారం పరిశీలించారు.ట్రెక్కింగ్ మార్గంలో లోటుపాట్లను మరియు పలు సూచనలను డిఎఫ్ఓకి, ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు. అనంతరం గండాలయ్య స్వామి వద్దకు చేరుకుని దాతల సహకారంతో నిర్మాణం జరుగుతున్న అన్న సత్రాన్ని మరియు గండాలయ స్వామి రాతి మండప నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి యాత్రికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు, దాతలకు సూచనలు చేశారు. ఈ ట్రెక్కింగ్ మార్గం ప్రజలకు పర్యాటకులకు ఎంతో ఆహ్లాదకరంగా, ఆనందంగా ఉంటుందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరచి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదం



పేపర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ మోరపాకుల అజయ్‌కుమార్

ప్రజాశక్తి- మేడికొండూరు

విద్యార్థులల్లో ప్రతిభను వెలుకి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని యాపిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ మోరపాకుల అజయ్ కుమార్ అన్నారు. మండలంలోని పేరేచర్ల రతనపల్లి రోడ్ లోని ఆపిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఆదివారం 9వ రాష్ట్రస్థాయి ఈ అభ్యాసం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్ష ఓఎంఆర్ పేపర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానాకి అనుగుణంగా వస్తున్న ఆధునిక విద్యా బోధనలు నిర్వహణలో ఈ అభ్యాస పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పరీక్ష మూడో తరగతి నుండి పదో తరగతి వరకు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కేంద్రాలలో నిర్వహించారు. ఈ- అభ్యాస్ ఫౌండర్ సీఈఓ డాక్టర్ ఫణి పవన్ మాట్లాడుతూ ఈ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏప్రిల్ 23న గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయభారత్ స్కూల్ జె నరేంద్ర రెడ్డి, సిఆర్ స్కూల్ రమణారెడ్డి, కొండవీడు స్కూల్ రమేష్, వివిధ స్కూల్స్ చైర్మన్ లు, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

బెంగాలీ గోల్డ్ వర్కర్స్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి -మంగళగిరి: మంగళగిరి మన్నెం వారి బజార్ నందు చింతకింది కనకయ్య హై స్కూల్ గ్రౌండ్‌లో బెంగాలీ గోల్డ్ వర్కర్స్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఆదివారం విజేతలకు బహుమతులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అందజేశారు. మంగళగిరి, విజయవాడ వన్ టౌన్, విజయవాడ టు టౌన్, తెనాలి, తాడేపల్లిగూడెం, వరంగల్ బెంగాలీ గోల్డ్ వర్కర్స్ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనగా విజయవాడ వన్ టౌన్ ప్రథమ స్థానంలోనూ, విజయవాడ టూ టౌన్ రన్నరప్ గానూ నిలిచారు. గెలుపొందిన విజేతలను ఎమ్మెల్యే అభినందించారు.


బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ఆహార పదార్థాల శుద్ధి, ఉత్పత్తి ప్రక్రియపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆహార పదార్థాల శుద్ధి, ఉత్పత్తి ప్రక్రియ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కెఎల్ విశ్వవిద్యాలయంలోని పుడ్ టెక్నాలజీ విబాగం వారు గ్లోబల్ ట్రెండ్స్ ఇన్‌పుడ్ ప్రోసెసింగ్ టెక్నాలజీ ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెఎల్‌యు పుడ్ టెక్నాలజీ విబాగ అధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఐఎిం అహ్మదాబాద్ నుండి పట్టా పొంది సింగపూర్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఓలం పుడ్స్ సంస్థలో ఉద్యోగిగా సమర్థ వంతంగా విధులు నిర్వహిస్తున్న బత్తినేని రామకృష్ణ ఆన్ లైన్ ద్వారా ముఖ్య అతిథిగా హాజరై ఆహార ఉత్పత్తుల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రపంచ స్థాయిలో ఆహార పదార్థాల శుద్ధి, ఉత్పత్తి ప్రక్రియ మరియు మార్కెటింగ్‌లో ఎదురయ్యే సవాళ్ల గురించి, వివరించారు. కాఫీ ఉత్పత్తులు, ఓరియో బిస్కెట్‌ల తయారీ ప్రక్రియ గురించి విద్యార్థులకు వివరించారు. పదార్థాలు, కొత్త ఉత్పత్తి పరిష్కారాలను అందించడానికి వినియోగదారు బ్రాండ్‌లతో తాము ఏవిధంగా భాగస్వామ్యం చేస్తారో వివరించారు. పుడ్ టెక్నాలజీ, వ్యవసాయ విబాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో.విసి డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


వర్క్‌షాపులో పాల్గొన్న డాక్టర్ కె. శ్రీనివాసులు, తదితరులు


ఎంపికైన పవర్ లిఫ్టర్లతో అసోసియేషన్ సభ్యులు

జాతీయస్థాయి పోటీలకు జిల్లా పవర్ లిఫ్టర్లు ఎంపిక

ప్రజాశక్తి -మంగళగిరి

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఈనెల 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్‌లోని జమ్మూలో జరుగుతున్నాయి. ఈ పోటీలకు గుంటూరు జిల్లా నుండి నలుగురు పవర్ లిఫ్టర్లు ఎంపికైనట్లుగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన కార్యదర్శి జి పుల్లేశ్వరరావు ఆదివారం తెలిపారు. 74 కేజీలు భాగంలో షేక్ అబ్దుల్ మతిన్, 54 కేజీల మహిళా విభాగంలో షేక్ సాదియా ఆల్మాస్, 84 కేజీలు భాగంలో షేక్ సబీనా, ప్లస్ 84 కేజీల భాగంలో నాగం జ్ఞాన దివ్య ఎంపికైనట్లుగా తెలిపారు. వీరికి కోచులుగా ఎండి కమురుద్దీన్, షేక్ సంధాని, షేక్ శిరీష వ్యవహరిస్తారని తెలిపారు.


కళాకారులను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ బృందం

రంగస్థల కళాకారులకు సత్కారం

ప్రజాశక్తి -తెనాలి

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి శనివారం, ఆదివారం ఎన్టీఆర్ వ్యక్తిత్వం, ఆయన నటించిన సినిమాలు, రాజకీయ జీవితంపై జరిగే చర్చా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో జరిగే ఈ కార్యక్రమంలో వెంపటి సత్యనారాయణ, కొల్లూరు బసవయ్య పాల్గొని సమ సమాజంపపై ఎన్టీఆర్ ప్రభావం అనే అంశం పై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారులు యడ్ల రవి వర్మతో పాటు వక్తలను సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో అయినాల మల్లేశ్వరరావు, మాదల కోటేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం. రాఘవరావు, ఉమ్మలనేని ధర్మారావు, దేవిశెట్టి భాస్కర్, బడుగు మోహనరావు, బొమ్మదేవర వెంకటేశ్వరరావు, గరికపాటి సుబ్బారావు, హదయరాజు, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


యడ్లపాటిచిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటికి నివాళి

ప్రజాశక్తి-తెనాలి:రాజకీయాల్లో అజాత శత్రువు యడ్లపాటి వెంకట్రావు అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావ్ వర్ధంతిని ఆదివారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. యడ్లపాటి చిత్రపటానికి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ తదితరులు నివాళు లర్పించారు. ఈ సందర్బంగా ఆనందబాబు మాట్లాడుతూ టిడిపిలో ఎన్నోకీలకమైన పదవులు అలంకరించిన యడ్లపాటి, ఆ పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన చివరి నిముషం వరకూ జగన్ పాలనలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ఘాటు విమర్శలు చేసేవారన్నారు. రాష్ట్రంలో జగన్‌పాలనను అంతమొందించటమే యడ్లపాటికి నిజమైన నివాళన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, నాయకులు అత్తోట శరత్‌బాబు, జొన్నాదుల మహేష్,జి.ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటపూర్ణచంద్‌లు తదితరులు పాల్గొన్నారు.



'ఉసా' రచనలు అనుసరణీయం : ఎమ్మెల్సీ డొక్కా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సామాజిక సాహితీవేత్త ఉ.సాంబశివరావు రచనలను ఆలోచింపచేస్తాయని వీటిని సామాజిక కవులు అనుసరించాలని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. పాత గుంటూరు నందు గల నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో ఆదివారం జరిగిన 73వ జయంతి సభలో మాణిక్య వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గొప్ప తత్వవేత్త ఉసా ఆలోచనలు ఈ సమాజానికి ఎంతో అవసరమని తెలుగు సమాజం లో ఎంతో ముఖ్యమైన వ్యక్తిగా దళితుల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన నికాసుగా నిలబడిన యోధుడని కొనియాడారు. ఆయన గొప్ప రచయితని ఆయన ఆలోచనలను రచనలను డిబేట్ పెట్టి విస్తతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అధ్యక్షత వహించారు. ద్రవిడ సమ్మేళనం చైర్మన్ ఆకురాతి మురళీకష్ణ, బిసి నాయకులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉ. నాగలక్ష్మి, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పివి రమణయ్య, బీసీ మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ రజక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి శివ పూర్ణయ్య, మేకల సుబ్బారావు పలకలూరు శివరావు తదితరులు ప్రసంగించారు. గుంటూరు నగరంలో ఉసా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రచనలను విస్తతంగా గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

నరాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన ఆరోగ్యసభలో డాక్టర్ పవన్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

జీవితాన్ని నరకప్రాయంగా మార్చే కండరాల నరాల వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, బిపి, మధుమేహం అదుపులో లేకుంటే ఆ వ్యాధులు విస్తరిస్తాయని పవన్ న్యూరో క్లినిక్ అధినేత డాక్టర్ సిహెచ్. పవన్ కుమార్ అన్నారు. ఆదివారం అరండల్‌పేట అవగాహన కార్యాలయంలో కె.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఆరోగ్యసభలో డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ మెదడుకి రక్తప్రసరణ సరిగా లేకపోతే బ్రెయిన్‌స్ట్రోక్ సమస్య ఉత్పన్నం అవుతుందని, మూతివంకరపోవటం, చేతులు, కాళ్లు చచ్చుబడిపోటం, ఉన్నట్లుండి నంగిరావటం స్ట్రోక్ లక్షణాలన్నారు. ఈ లక్షణం కనిపించిన నాలుగున్నర గంటల్లోపు వైద్యం అందించాలన్నారు. మెడవెనుక వెన్నుపూస దెబ్బతిన్నా కండరం దెబ్బతిన్నా మెడనొప్పి వస్తుందని, నిర్లక్ష్యం చేస్తే స్పాండిలైటిస్ అనే సమస్య ఉత్పన్నం అవుతుందన్నారు. మెడ ఆనుకునే విధంగా నిటారుగా కూర్చోవటం, కంప్యూటర్‌పై వర్క్‌చేసే వారు తల ఎత్తకుండా కనపడే ఎత్తులో కూర్చోవటం లాంటి ఏర్పాట్లు చేసుకుంటే మెడనొప్పి రాదన్నారు. డిస్క్‌ప్రాబ్లమ్స్ ఉన్న వారు అధిక బరువులు ఎత్తకూడదన్నారు. ఆహార నియంత్రణలోనే మంచి ఆరోగ్యం సాధ్యమని, మన ఇష్టానుసారం ఆహారం తీసుకుంటే ఆ ఆహారం కొలెస్ట్రాల్‌గా మారి, రక్తనాళాలలో పేరుకుపోయి రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ సందర్భంగా సంగం డైరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్‌బాబు, ఆర్ ఎంపిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజా సిద్ధార్థ, యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్, సాయి రాంలు, ఇతర అవగాహన సభ్యులు బెస్ట్ న్యూరాలజిస్ట్ పురస్కారం పొందిన డాక్టర్ పవన్‌కుమార్‌ను సన్మానించారు.





పుస్తక మహోత్సవం ముగింపు సభలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగమణికి పుస్తకాలను అందజేస్తున్న నిర్వాహకులు







ముగిసిన పుస్తక పండుగ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గత పదకొండు రోజులుగా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతున్న పుస్తక మహోత్సవం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. చివరి రోజు ఆదివారం రాత్రి 10 గంటల వరకు సందర్శకులు పుస్తక మహోత్సవ్‌కు వస్తూనే ఉన్నారు. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన పుస్తక మహోత్సవ్ 19వ తేదీ వరకు కొనసాగింది. ఈ మహోత్సవ్ ఎంతో మంది పుస్తక ప్రియులను ఆకట్టుకుంది. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారి కోసం ఎన్నో పుస్తకాలు వివిధ పబ్లిషింగ్ సంస్థలు మహోత్సవ్‌లో ఏర్పాటు చేయడంతో పాటు వాటిని ఎక్కువ మంది కొనుగోలు చేశారు. అలాగే మహోత్సవ్‌లో ఏర్పాటు చేసిన గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై వివిధ సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ప్రతిభా వేదికపై పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు చివరి రోజున బహుమతులను అందజేశారు.

జాషువా కవిత్వదర్శిని పుస్తకం అంకితం

జాషువా కవిత్వంలో విలువలు, సాహిత్య సంపద ఉంటాయని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పుస్తక మహోత్సవ్‌లో భాగంగా గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై ఆదివారం సాయంత్రం జాషువా కవిత్వదర్శిని పుస్తకాన్ని మాణిక్యవరప్రసాద్ అంకితం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ వర్ధమాన పరి స్థితుల లోనూ భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండాలో అలాంటి పూర్తి సామర్థ్యం జాషువా కవిత్వానికి ఉందన్నారు. చాలా సరళమైన సాహిత్యాన్ని సంగీ తంతో మేళవించి రాయగల సామర్థ్యం ఉన్న కవి జాషువా అన్నారు. సమా జంలో రుగ్మతలు ఎత్తి చూపి పరిష్కార మార్గాలను అన్వేషించే వ్యక్తి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జి. సాంబశివరావు మాట్లాడుతూ సమకాలీన సమాజాన్ని పద్యం రూపంలో తీసుకువచ్చిన గొప్ప కవి జాషువా అన్నారు.ఎవరికైనా అర్థమయ్యే సరళీకృతంలో తన భావుకతను కవిత్వం ద్వారా వివరించారన్నారు. కుల వివక్ష, అసమానతలను రుపు మాపే మానవతా ప్రబోదం, జాతీయ తాభావాలను తన కవిత్వం ద్వారా చాటారన్నారు. అనంతరం తాను రచించిన జాషువా కవిత్వ దర్శిని పుస్తకాన్ని అంకితమిచ్చారు. అనువాదకులు వి.వల్లభరావు, బుక్ ఫెస్టి వల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శిలు మనోహర్‌నాయుడు, కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

అధిక ఎరువుల వినియోగంతో భూసారానికి ముప్పు

- **రబీ పంటలకు ఎరువుల కొరత లేదు**
- **ప్రజాశక్తి ప్రతినిధితో వ్యవసాయ శాఖ గుంటూరు జిల్లా అధికారి వెంకటేశ్వర్లు**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పైర్లకు అవసరానికి మించి ఎరువులను వినియోగించడం తగదని వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఎన్. వెంకటేశ్వర్లు చెప్పారు. ఎరువులు అధికంగా వినియోగడం వల్ల భూసారం తగ్గిపోయే భవిష్యత్తులో పంటలకు మరిన్ని ఇబ్బందులు వస్తాయని ఆయన వివరించారు. రబీలో ఎరువుల కొరత లేదని ఆయన తెలిపారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

జిల్లాలో ఎరువుల సరఫరా ఎలా ఉంది?

జిల్లాలో రబీ సీజన్‌లో లక్ష టన్నుల ఎరువులు అవసరం ఉంది. ఇప్పటికే 76 వేల టన్నులకు పైగా వినియోగించారు. 17 వేల టన్నులు అందుబాటులో ఉన్నాయి. ఇంకా 12 వేల టన్నులకు ఇండెంట్ పెట్టి ఉన్నాం. వాస్తవంగా రబీ సాగులో అవసరానికి మించి అదనంగా ఎరువులు వినియోగించారు.

సగటున ఎంత వినియోగించాలి?ఎంత నియోగించారు?

జొన్న, మొక్కజొన్న, ఇతర ఆరుతడి పంటలకు ఎకరాకు మూడు బస్తాల యూరియా, రెండు బస్తాల కాంప్లెక్సు లేదా డిఎపి వినియోగించాలి. కానీ ఒక్కో ఎకరాకు కనీసం 10 బస్తాలకు తగ్గకుండా వినియోగించారు. అధిక దిగుబడుల



కోసం ఇబ్బడి ముబ్బడిగా ఎరువులను వినియోగించడం వల్ల భూమిలో సారం ధ్వంసం అవుతుంది. ఇది భూమి భవిష్యత్తుకు నష్టం చేస్తుంది. ఈ విషయంలో రైతులను చైతన్యపర్చడానికి ఎంతో కృషి చేశాం. అధికంగా వినియోగం చేశారని గుర్తించి చాలా ప్రాంతాలకు రైతులకు తెలియజెప్పాం.

జిల్లాలో రబీ పంటలు ఎంత విస్తీర్ణంలో వేశారు?

జిల్లాలో రబీలో 1.73 లక్షల ఎకరాల్లో పంటలు వేయాల్సి ఉండగా 1.38 లక్షల ఎకరాల్లోనే పంటలను



వేశారు. అక్టోబరు,నవంబరులో అకాల వర్షాల వల్ల రబీ పంటవేయడానికి ఇబ్బంది ఏర్పడింది. అందువల్ల జాప్యం జరిగి కొంత మంది పంటలను వేయలేకపోయారు. 35 వేల ఎకరాల్లో పంటలను వేయలేక పోయారు.

ప్రస్తుతం పైర్లు ఏ దశలో ఉన్నాయి?

జిల్లాలో జొన్న, మొక్కజొన్న, శనగ, మినుము, పెసర తదితర పంటలు పూత దశలో ఉన్నాయి. మరో నెల రోజుల తరువాత కోతలు కోసే అవకాశంఉంది. జిల్లాలో 51 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తారని అంచనా వేయగా అత్యధికంగా 65 వేల ఎకరాల్లో వేశారు.జొన్న, శనగ, మినుము, పెసర విస్తీర్ణం తగ్గింది.

ఖరీఫ్ దిగుబడులు ఎలా ఉన్నాయి?

ఖరీఫ్‌లో వరి దిగుబడి ఆశాజనకంగా ఉంది. సగటున 36 బస్తాల వరకు దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 42 బస్తాల వరకు వచ్చిందని రైతులు చెబుతున్నారు. అతి తక్కువగా 32 బస్తాల దిగుబడి వచ్చింది. కోతల సమయంలో వర్షాలు లేకపోవడం వల్ల చాలా వరకు పంట చేతికి వచ్చింది. కొద్ది ప్రాంతాల్లో మాండూస్ ప్రభావం వల్ల స్వల్ప నష్టం జరిగింది. తుపాను వల్ల వరి, మినుము పంటలకు సుమారు 17.44 వేల ఎకరాల్లో నష్టం జరిగింది.

పత్తి దిగుబడి ఎలా ఉంది ?

అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరాకు 7 నుంచి 10 క్వింటాళ్ల లోపు దిగుబడి వచ్చింది. గులాబి పురుగు, ఇతర తెగుళ్ల ప్రభావం కన్నా వర్షాలకే పత్తి పూత, పిందె రాలిపోయి నష్టం జరిగింది. అయితే వర్షాల ప్రభావం లేని గ్రామాల్లో 10 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చింది. వర్షాలు తక్కువగా కురిసిన తాడికొండ మండలంలో పత్తి దిగుబడి బాగుంది.